నమస్తే తెలంగాణ
నాగర్‌కర్నూల్
5 | మహబూబ్‌నగర్, ఆదివారం 22 సెప్టెంబర్ 2024 | NAGARKURNOOL

పాడిని రోడ్డున పడే శారు

- కల్వ కుర్తి-హై దరాబా ద్ ప్రధాన రహదారిపై పాడి రైతుల ధర్నా

కల్వకుర్తి, సెప్టెంబర్ 21 : బకాయి ఉన్న నాలుగు పాల బిల్లులను వెంటనే చెల్లిం చాలని డిమాండ్ చేస్తూ శనివారం కల్వకుర్తి పాల శీ తీరణ కేంద్రం ఎదుట కల్వకుర్తి- హైదరాబాద్ ప్రధాన రహదారిపై పాడి రైతులు ధర్నా నిర్వహిం చారు. కొందరు రైతులు రోడ్డుపై పడుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వరంగ సంస్థ అయిన విజయ డెయిరీకి పాలు పోస్తున్నామని, కాం గ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పాల బిల్లులు పెండిం గ్‌లో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చే శారు. 15 రోజులకు చెల్లిం చాల్సిన పాలబిల్లులు 4 వి డుతలుగా పెండింగ్‌లో ఉన్నాయని, పాడిని నమ్ము కొని బతుకున్న తమ కుటుం బాలు రోడ్డున పడ్డాయ ని వాపో యారు. ఇంటి ఖర్చులు, కిరాణ, పశువుల దాణ, పిల్లల స్కూల్, కాలేజీ ఫీజులకు పాల బిల్లులే ఆధారమన్నారు. రెండు నెలలుగా బకా యిలు ఉండడంతో దిక్కుతోచకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన నాటి నుం చే ఈ పరిస్థితి దాపురించిందని, రైతు లను అరి గోసకు గురిచేస్తున్నదని మం డిప డ్డారు. ఒక్కో పాడి రైతుకు 4 బిల్లు లకు గానూ సరాసరి రూ.50వేల నుంచి రూ.5లక్షల వరకు విజయ డెయిరీ బ కాయి ఉందని చెప్పారు. రైతులంటే ప్రభు త్వం చిన్నచూపు చూస్తున్నదని మండిపడ్డారు. వెంటనే పెండిం గ్‌లో ఉన్న నాలుగు బిల్లులను ఏక కాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో పాడి తైలు కిశోర్, బాలరాజు, శ్రీనివా స్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీశైలం, ఖాజాపాష, మల్లే శ్, మహేందర్ డ్డి, లక్ష్మారెడ్డి, వెంక టిడ్డి, సురే శ్, శ్రీనివాస్, కృష్ణయ్య పాల్గొన్నారు.

కల్వకుర్తి- హైదరాబాద్ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహిస్తున్న పాడి రైతులు

అడ్డాకులలో ఘోర రోడ్డు ప్రమాదం

రోడ్డుకు అడ్డంగా ఉన్న బస్సును తొలగిస్తున్న ఎల్‌అండ్‌టీ సిబ్బంది

- లారీని ఢీకొన్న వోల్వో
- బస్సు మీదపడి రోడ్డు పక్కనున్న వ్యక్తి మృతి
- బస్సులోని ఎనిమిది మందికి తీవ్రగాయాలు

మూసాపేట, సెప్టెంబర్ 21 : వోల్వో బస్సు, లారీ ఢీకొన్న ఘటనలో ఒకరు మృతిచెందగా, ఎని మిది మంది గాయపడిన ఘటన అడ్డాకుల మ ండల కేంద్రంలో చోటుచేసుకున్నది. ఇందుకు సం బంధించి పోలీసులు, స్థానికుల కథనం ప్రకా రం.. వోల్వో బస్సు శుక్రవారం రాత్రి బెంగుళూరు నుంచి 27మందితో హైదరా బాడ్‌కు బయలుదేరింది. శని వారం తెల్లవారు జామున అడ్డాకుల పోలీస్‌స్టేషన్ సమీపంలోకి రాగానే ఆ సమయంలోనే జాతీయ రహదారిపై హైదరా బాద్ నుంచి వస్తున్న లారీ యూటర్న్ తీసుకొని తిరిగి హైదరా బాద్ వైపు వెళ్తుం డగా బెంగళూర్ నుంచి వస్తున్న వోల్వో బస్సు ఢీ కొట్టి బోల్తాపడింది. అలాగే వోల్వో బస్సులో ప్ర యా ణికులు ఎని మిది మందికి గాయాల య్యాయి. డ్రైవర్ వెంకటేశ్, కుమార్, శ్యాం కు మార్, కిరణ్‌కు తీ వ్ర గాయాలు కా గా, మరో నలుగు రికి స్వల్ప గాయా ల య్యాయి. వీరిని చికిత్స కోసం ఎల్‌అండ్‌టీ అంబులెన్స్‌లో జిల్లా దవా ఖానకు తర లిం చారు. బస్సులో ఉన్న మిగతా వారిని పోలీసు లు వేరే బస్సులో హైదరాబాద్‌కు తరలిం చారు. రో డ్డుకు అడ్డంగా పడి ఉన్న బస్సును ఎల్‌అండ్‌టీ సి బ్బంది క్రేన్ల సహాయంతో పక్కకు తొలగించి ట్రా ఫిక్‌ను క్లియర్ చేశారు.

కృష్ణయ్య(ఫైల్)

బస్సు మీదపడి మాంసపు ముద్దగా..

వోల్వో బస్సు, లారీ ఢీకొన్న ఘటనలో జాతీయ రహదారి పక్కనే బహి ర్భూమికి వెళ్లిన అడ్డాకులకు చెందిన ఆటోడ్రైవర్ కృష్ణయ్యపై వేగంగా బస్సు వచ్చి పడడంతో శరీరం మొత్తం ఛిద్రమై మాంసపు ముద్దగా మారింది. కాగా, మృతుడు కృష్ణయ్యకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

పెబ్బేరులో ఏటీఎం లూటీ

- గ్యాస్ కట్టర్‌తో కత్తిరించి నగదు చోరీ
- రూ.17.92 లక్షలు మాయం చేసిన దుండగులు

పెబ్బేరు, సెప్టెంబర్ 21 : భార తీయ స్టేట్ బ్యాంక్‌కు చెందిన ఏటీఎం కేంద్రంలో దొంగలు చొరబడి రూ.17.92లక్షల నగదును ఎత్తు క్లైన ఘటన వనపర్తి జిల్లా పెబ్బేరులో చోటుచేసుకు న్నది. రెండు రోజుల కిందటే చోరీ జరి గిట్లు పోలీ సులు నిర్ధారిం చారు. వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వర రావు కథనం ప్రకారం.. పెబ్బేరు బస్టాండ్ ఎదురు గా ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంలో 19వ తేదీన మ ధ్యాహ్నం బ్యాంక్ సిబ్బంది నగదు జమ చేసి వెళ్లా రు. 20వ తేదీ తెల్లవారు జామున గుర్తు తెలియని వ్యక్తులు ఏటీఎంను గ్యాస్ కట్టర్ సాయంతో మెషి న్‌ను కత్తిరించి అందులో ఉన్న రూ. 17ల క్షల 92,500ల నగదును ఎత్తు క్లైారు. వారు వెళ్లి పోతూ ఏటీఎం షట్టర్‌ను సగం వరకు మూసి ఉంచడం తో.. అది రిపేరులో ఉందన్న భావనతో కస్టమర్లు ఎవరూ లోప లికి వెళ్ల లేదు. దీంతో చోరీ జరి గిన విష యాన్ని బ్యాంక్ అధికారులు ఆలస్యంగా గమనిం చారు. దుండ గులు చోరీ సమయంలో పలు జాగ్ర త్తలు తీసుకున్నారు. సీసీ కెమెరాలకు నల్లటి స్ప్రే కొట్టి, వాటి పరికరాలన్నింటినీ తమతో తీసు క్లైారు. మెషిన్‌ను కట్ చేస్తున్న సమయంలో అందులోని కరెన్సీ కాలిపోకుండా నీటిని చల్లుతూ జాగ్రత్తలు తీ సుకున్నారు. ఒక వాహనంలో వచ్చి పకడ్బందీ ప్ర ణా ళికతో ఏటీఎంను చోరీ చేసినట్లు డీఎస్పీ తెలిపా రు. ఘటనా స్థలాన్ని వనపర్తి ఏఎస్పీ రాందాస్ తే జావత్ సందర్శిం చారు. క్లూస్ టీంతో వివరాలు సేక రిం చారు. ఏటీఎంల సూపర్ వైజర్ నర్సిం హాగౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్న ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

కట్టర్‌తో ధ్వంసం చేసిన ఏటీఎం

న్యూలైఫ్ దవాఖానకు షోకాజ్ నోటీసు

నాగర్‌క ర్నూల్, సెప్టెంబర్ 21 : నాగర్‌క ర్నూల్ జిల్లా కేంద్రంలోని న్యూ లైఫ్ దవా ఖాన నిర్వాహ కులకు జిల్లా వైద్య ఆరో గ్య శాఖఅధికారులు శనివా రం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. దవా ఖాన రిజిస్ట్రే షన్‌ను ఎందుకు రద్దు చేయ కూడదో సమా ధానం ఇవ్వాలని అందులో తెలిపారు. దవా ఖానపై ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నోటీసు జారీ చేశామన్నారు. సదరు ఆర్ఎంపీ అర్హత లేకున్నా వై ద్యం చేస్తున్నాడని, మహిళా పేషెంట్లపై అస భ్యంగా ప్రవర్తిం చడంతో దవా ఖాన గుర్తింపు రద్దు చేస్తున్నట్లు నోటీసులో అధికా రులు పేర్కొన్నారు.

అచ్చంపేటలోని ప్రభుత్వ ఏరియా దవాఖాన

ఆవరణలో నేలపైనే కూర్చున్న మహిళలు

అచ్చంపేట దవాఖానలో ఒకే మంచంపై ఇద్దరిద్దరు రోగులు ఉన్న దృశ్యం

- మంచాల్లేక రోగులకు ఇక్కట్లు
- ఒకో బెడ్డుపై ఇద్దరు.. ముగ్గురికి చికిత్సలు
- విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులు
- మధ్యాహ్నానికే ఓపీ సేవలు బంద్
- 44 మందికిగానూ 10 మంది డాక్టర్లే..
- అచ్చంపేట దవాఖానలో స్టాఫ్ కొరత

'పేరు ఘనం.. సౌకర్యాలు శూన్యం' అన్నట్లు అచ్చంపేట దవాఖాన పరిస్థితి తయారైంది. వంద పడకల స్థాయి ఉన్నా.. సరిపడా మంచాల్లేక రోగులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఒక్కో బెడ్డుపై ఇద్దరు.. ముగ్గురు చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న వేళ వైద్యశాల కిటకిటలాడు తున్నది. అయితే సిబ్బంది కొరత వేధిస్తున్నది. ప్రతిరోజూ మధ్యాహ్నానికే ఔట్‌పేషెంట్లకు సేవలు నిలిచిపోతున్నాయి. దీంతో రోగులకు 'ఓపి'క నశించిపోతున్నది. 44 మందికిగానూ కేవలం 10 మంది డాక్టర్లే విధులు నిర్వర్తిస్తుండడంతో పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

– అచ్చంపేట రూరల్, సెప్టెంబర్ 21

సరిపడక!

పేరుకే వంద పడకల దవాఖాన

అచ్చంపేట దవాఖానలో పేరుకే వంద పడకల స్థాయి.. కానీ రోగులకు మాత్రం సరిపడా సదు పాయాలు కరువయ్యాయి. అందు బాటులో డాక్టర్లు, మంచాలు లేక పోవడంతో తీవ్ర ఇక్కట్లు తప్పడం లేదని రోగులు ఆరోపిస్తున్నారు. రెండు నెలల నుంచి సీజనల్ వ్యాధులు విజృం భిస్తుండ డంతో వైద్య శాల రోగులతో కిక్కిరిసిపో తున్నది. నిత్యం వందలాదిగా తరలివస్తుండ డంతో చికిత్స కోసం బారులు దీరుతున్నారు. రోగులను పరీక్షించిన డాక్టర్లు వివిధ రకాల పరీక్షల కోసం రెఫర్ చేస్తున్నారు. వారు టెస్టులు చేయించుకొని చికిత్సలు చేయిం చుకుంటుండడంతో వైద్యశాల 3వ అంతస్తులో ఉన్న 4వ రూంలో మధ్యాహ్నం 12 గంటల వరకే బెడ్లన్నీ పుల్ అవుతున్నాయి. ఈ వార్డులో విధుల్లో ఉండే ఇద్దరు నర్సింగ్ సిబ్బంది ఇక్కడి రోగులకు చికిత్సలు అందిస్తున్నారు.

తక్కువగా మంచాలు ఉండడంతో ఒక్కో బెడ్డుపై ఇద్దరు, ముగ్గురు పేషెంట్లకు ట్రీట్‌మెంట్ చేస్తున్నారు. మంచాలు ఖాళీ గా ఉంటేనే చేర్చుకుంటామని నర్సింగ్ ఆఫీసర్లు తెగేసి చెబుతున్నారని రోగులు ఆరో పిస్తున్నారు. దీంతో చేసేది లేక కొందరు పక్కవారిని బతిమిలాడి సెలెన్ ఎక్కిం చుకుంటుండగా.. మరికొందరు.. వార్డులో నేలపై కూర్చుంటున్నారు. మరి కొందరు మెరు గైన వైద్యం కోసం ప్రైవేటు దవా ఖానల దారి పడుతున్నారు. సర్కా రు దవాఖానల్లో వైద్యం చేయించుకోవా లంటే రోగికి కచ్చితంగా సహాయకుడు అవసరమని, ఆధార్ కార్డుతో రావాలని సిబ్బంది సూచిస్తున్నారు.

☛ తన తల్లికి మలేరియా వచ్చిందని డాక్టర్లు టెస్టుల అనంతరం నిర్ధారించారని అమ్రాబాద్ మండలం మాధవానిపల్లికి చెందిన ఆమె సహాయకుడు కార్తీక్ తెలిపాడు. అయితే ఇక్కడ సరిపడా మంచాలు లేక చికిత్సకు ఆలస్యం చేస్తున్నారన్నాడు. బెడ్లు లేకపోవడంతో ఇందుకు కారణంగా చెబుతున్నాడు.

☛ తన కొడుకు జయంత్‌కు టైఫాయిడ్ రాగా వంద పడకల దవాఖానకు వచ్చానని, ఇక్కడి డాక్టర్ మూడ్రోజుల కోర్సుకు రెఫర్ చేయగా.. పడుకోనికే సరిపడా బెడ్లు లేవని బొమ్మనపల్లికి చెందిన నారమోని వెంకటయ్య వాపోయాడు. దీంతో ఇతరులను బతిమిలాడి తన కొడుక్కి సెలెన్ బాటిల్ ఎక్కించేందుకు ఒప్పించామన్నాడు.

☛ బెడ్ల కొరతతో ఒకే మంచంపై తాను, తన బావ సింగారానికి చెందిన చంద్రునాయక్ సెలెన్ బాటిల్ ఎక్కించుకున్నామని మండలంలోని కిష్ట తండాకు చెందిన మంగ్లా వాపోయాడు. నిత్యం మధ్యాహ్నం 12 గంటల వరకే ఉంటుందని, తర్వాత ఇచ్చేది లేదని ఇక్కడి సిబ్బంది చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశాడు.

స్థాయి 100 పడకలైనా.. 70 పడకలకే అనుమతి

అచ్చంపేట దవాఖాన వంద పడకలదైనా అనుమతులు మాత్రం 70 పడకలకే ప్రభుత్వం ఇచ్చింది. పూర్తిస్థాయిలో పడకలకు సరిపడా డాక్టర్లు లేరని 44 మందికిగానూ కేవలం 10 మందిని మాత్రమే నియమించింది. రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండడంతో స్థాయిని పెంచడంతోపాటు వైద్యులనూ కేటాయించాలి. అలాగే శానిటరీ సిబ్బంది కొరత ఉన్నదని, స్థాయి పెంపు చేయాల్సిందిగా నివేదికలు అందించాం. నిర్ణయం ప్రభుత్వం చేతుల్లో ఉంది. నెల రోజుల నుంచి సీజనల్ వ్యాధులు విజృంభిస్తుండడంతో రోగులు పెద్ద మొత్తంలో దవాఖానకు వస్తున్నారు. బెడ్లు సరిపడాలేని మాట వాస్తవమే.. ప్రస్తుతం కేవలం 70 వరకు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. వాటిపైనే రోగులకు సిబ్బంది వైద్య చికిత్సలు అందిస్తున్నారు. అదనంగా బెడ్ల కోసం వైద్య, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు నివేదించాం. సర్కారు మంజూరు చేయాల్సి ఉంది.

– డాక్టర్ ప్రభు, సూపరింటెండెంట్, అచ్చంపేట దవాఖాన

☛ బల్మూర్ మండలం బాణా లకు చెందిన చంద్రకళ ఇద్దరు కుమారులకు టైఫాయిడ్ రాగా, పది రోజుల కిందట అచ్చంపేట దవా ఖానకు వచ్చింది. అయితే వైద్యం చేయించేందుకు సరిపడా మంచాలు లేవని అక్కడి సిబ్బంది చికిత్సకు నిరాకరిం చలని వాపో యింది. ఉదయం 10 గంటల్లోపు వస్తేనే డాక్టర్ పరీక్షిస్తారని.. తర్వాత టెస్టులు చేయించుకోవాలంటే అక్కడి సిబ్బంది లేనిపోని రూల్స్ అంటూ మాట్లా డుతున్నారని, ఇదెక్కడి దవాఖాన అంటూ మండిపడింది.

☛ బల్మూరు మండలం జిన్ కుం టకు చెందిన బాల స్వామి ఎడమ చేయి చిటికెన వేలకు ప్రమా దవ శాత్తుగాయ మైంది. దీంతో సర్కారు దవా ఖానకు మధ్యాహ్నం వస్తే డాక్టర్ పరీక్షించి ఇంజక్షన్ వేసు కోమని తెల్ల కాగితంపై రాసి ఇచ్చారు. అయితే మధ్యాహ్నం దాటడంతో సూది మందులు ఇవ్వ డానికి ఆరోగ్య సిబ్బంది నిరాకరిం చారని సదరు వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశారు.

మందులు బయటకు రాస్తున్న వైద్యులు

పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా మారింది.. అచ్చంపేట వంద పడకల దవాఖాన పరిస్థితి. వివిధ రోగాల బారిన పడి దవాఖానకు వచ్చిన వారికి మందుల కొరత వేధిస్తున్నది. వైద్యులు చీటీపై మందులు రాసి పంపిస్తుండ డంతో రోగులు, వారి సహాయకులు ప్రైవేటు మెడికల్ షాపులకు పరుగులు పెడుతున్నారు. శనివారం అచ్చంపేట దవాఖానను 'నమస్తే తెలంగాణ' విజిట్ చేయగా, పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రస్తుతం సీజనల్ వ్యాధులతో ప్రజలు సర్కారు దవాఖానకు క్యూ కడుతున్నారు. దగ్గు, జ్వరం, సర్ది, ఒళ్లు, మోకాళ్ల నొప్పులతో వైద్యం కోసం దవాఖానకు వస్తున్నారు. అయితే వైద్యులు, సిబ్బంది కొరతతో వైద్య సేవలు అంతంత మాత్రమే అందుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు కనీసం తాగేందుకు మంచినీళ్లు కూడా లేవన్నారు. బయటి నుంచి వాటర్ బాటిళ్లు కొనుగోలు చేయాల్సి వస్తుందన్నారు. ఇక్కడ అన్నీ సమస్యలే అంటూ అసహనం చెందారు.

టెస్టులు చేయడానికి సిబ్బంది లేరు..

దవాఖానకు రోగులు అధికంగా వస్తున్నారు. సీజనల్ వ్యాధులతో టెస్టులు చేయించు కోవాలని డాక్టర్లు సూచిస్తూ చిట్టీ రాసిస్తున్నారు. టెస్టుల కోసం చిట్టీలు పట్టుకొని గంటల తరబడి లైన్‌లో నిల్చుంటున్నాం. సరిపడా సిబ్బంది లేకపోవడంతో బాగా ఆలస్యమవుతున్నది. గర్భిణులు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇద్దరు డాక్టర్లు మాత్రమే ఓపీ చూస్తుండడంతో మధ్యాహ్నం వరకు కూడా రోగులు వైద్యం చేయించుకోవడానికి బారులు తీరారు. సిబ్బంది కొరత తీర్చాలి.

– మౌనిక, హాజీపూర్

మందులు బయటికే అంటుండ్రు

మా పాపకు జ్వరంతోపాటు సర్ది అయ్యింది. శనివారం సర్కారు దవాఖానకు తీసుకొచ్చి డాక్టర్ సలహా మేరకు టెస్టులు చేయించా. డాక్టర్ రిపోర్టులు చేసి నాలుగు రకాల మందులు రాసిచ్చాడు. మందులు తీసుకునేందుకు వెళితే సిబ్బంది ఒక్క దగ్గు మందు చేతికి ఇచ్చి మిగతావి దవాఖానలో సప్లయ్ లేదు బయటికెళ్లి తీసుకోవాలని చెప్పారు. ప్రైవేట్‌కు వెళ్లి చూయించుకోలేని పరిస్థితుల్లోనే సర్కారు దవాఖానకు వచ్చాం. ఇక్కడ కూడా అవి లేవు, ఇవి లేవు అంటూ ప్రతీది బయటకు రాస్తే మేం ఏం చేయాలి.

– మహ్మద్ నిరంజన్, అచ్చంపేట, నాగర్‌కర్నూల్ జిల్లా

ఆల్మట్టి, నారాయణపుర ప్రాజెక్టులకు స్వల్ప వరద

అయిజ, సెప్టెంబర్ 21 : ఆల్మట్టి, నారాయణపుర ప్రాజెక్టులకు స్వల్ప వరద కొన సాగుతున్నది. శనివారం ఆ ల్మట్టికి ఇన్‌ఫ్లో 16,214, అవుట్ ఫ్లో 16,214 క్యూసెక్కులుగా ఉన్నది. పూ ర్తి స్థాయి నీటి మట్టం 129.72 టీఎం సీలకు గానూ, ప్రస్తుతం 128.19 టీఎంసీల నిల్వ ఉన్నది. నారాయణపు ర ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 15,748, అవుట్ ఫ్లో 13,898 క్యూసెక్కులుగా ఉన్నది. పూర్తి స్థాయి నీటి నిల్వ 37.64 టీఎం సీలకు గానూ ప్రస్తుతం 37.59 టీఎం సీల నిల్వ ఉన్నది. టీబీ డ్యాం కు ఇన్‌ఫ్లో తగ్గుతోంది. ఇన్‌ఫ్లో 10,694, అవుట్‌ఫ్లో 10,142 క్యూసెక్కులుగా నమోదైంది. 105.788 టీఎంసీల గరిష్ఠ సామర్థ్యం కలిగిన డ్యాంలో ప్రస్తుతం 101.773 టీఎం సీ నీటి నిల్వ ఉన్నది. ఆర్డీఎస్ ఆనకట్టలో నీటి నిల్వ క్రమేపీ తగ్గుతోంది. ఇన్‌ఫ్లో జీరో ఉండగా, ఆర్డీఎస్ ఆయక ట్టుకు 450 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. కాగా, మరో నాలుగైదు రోజుల్లో ఆర్డీఎస్ ఆనకట్ట వద్ద నీటి మట్టం పూర్తిగా తగ్గిపోతే ఆయక ట్టుకు నీటి విడుదల నిలిచిపోయే అవకాశం ఉన్నది.

హరితహారం చెట్ల నరికివేత

ఇప్పటూర్ శివారులో నరికి వేతకు గురైన హరిత హళం చెట్లు

నవా బేట, సెప్టెంబర్ 21 : మండలంలోని ఇప్పటూర్ శివారులో బీటీ రోడ్డుకు ఇరువైపులా కేసీఆర్ ప్రభుత్వంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా నాలుగేండ్ల కిందట గుల్‌మొహర్ మొక్కలను నాటారు. ప్రస్తుతం చెట్లుగా ఏపుగా పెరిగాయి. రోడ్డు పక్కనే గల సోలార్ ప్లాంట్ వారు తమ సోలార్ ప్లేట్లకు ఈ చెట్ల ద్వారా నీడ వస్తుందని గ్రామ పంచాయతీ అనుమతి తీసు కోకుం డానే సుమారు 50 చెట్లను నరికివేశారు. నరికివేసిన చెట్ల మొద్దులను ఇతరులకు విక్ర యించినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి కల్పనను వివరణ కోరగా.. అనుమతి లేకుం డానే చెట్లను నరికారని, నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుం టామని తెలిపారు.

కస్తూర్బా పాఠశాల తనిఖీ చేసిన డీసీడీవో

మానవ పాడు, సెప్టెంబర్ 21 : వారం రోజులుగా కస్తూర్బాగాంధీ పాఠశాలకు నీళ్లు సరఫరా కావడం లేదని 'నీటి తంటా' పేరుతో 'నమస్తే తెలంగాణ దినపత్రికలో కథనం ప్రచురితమైంది. దీంతో అ దనపు కలెక్టర్ ఆదేశాల మేరకు గద్వాల జీసీడీవో ఫర్జానా శనివారం పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలకు నీటి సరఫరా నిలిచి పోవడానికి గల కార ణాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నీటి సంపును పరిశీలించగా, అందులో చెత్తా చెదారం పురు గులు కనిపించడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి కలుషిత నీళ్లు విద్యార్థులకు సరఫరా చేస్తే వ్యాధులు రావా అంటూ ప్రశ్నించారు. రెండ్రో జుల్లో సమస్య పరిష్కారానికి చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. మరోసారి సమస్య ఉత్పన్నమైతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరిం చారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్ ఉన్నారు.

సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

అవయవాలపై అవగాహన కల్పిస్తున్న విద్యార్థి

- ఎస్వీఎస్ దవా ఖాన ఎండీ కేజే రెడ్డి

మహబూ బ్ న గర్ , సెప్టెంబర్ 21 : వైద్య విజ్ఞాన సదస్సుతో విద్యార్థులకు వైద్య రంగంపై ఆలో చ శక్తి పెంపొందుతుందని, విద్యార్థులు సద్వినియోగ చేసుకోవాలని ఎస్వీఎస్ ఎండీ డాక్టర్ కేజే రెడ్డి అన్నారు. మహబూ బ్ న గర్‌లోని ఎస్వీఎస్ మెడికల్ కళా శాలలో శనివారం వైద్య విజ్ఞాన ప్రదర్శన (ఎస్వీఎస్ మెడ్ ఎక్స్‌పో-2024)లో ప్రదర్శించిన మానవ శరీరంలోని అవయవాలు, వైద్య సేవలు ఎలా అంది స్తాలని విద్యార్థులకు కళ్లకు కట్టినట్లు సదస్సులో తెలుసుకున్నారు. ఈనెల 23 వరకు జరిగే వైద్య విజ్ఞాన సదస్సులో మొత్తం 25విభాగాలకు సంబంధించిన అంశాలను ప్రదర్శనకు ఉంచారు. రెండోరోజు ఆర్థో, ఈఎన్‌టీ, నర్సింగ్, ఫిజియాలజీ, ఫార్మాసాలజీ మెడిసిన్, బయో కెమిస్ట్రీ విభాగాలకు సంబంధించి 1,200 రకాల స్టాల్స్ ఏర్పాటు చేయగా, మొత్తం 3వేల మంది విద్యార్థులు తిలకిం చారు. ఈ సదస్సును ఉమ్మడి జిల్లాలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రెసిడెంట్ కార్యదర్శి రాంరెడ్డి, ప్రిన్సి పాల్ జోషి, వైస్ ప్రిన్సిపాల్ రోహిత్, దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనను ఆసక్తిగా తిలకిస్తున్న విద్యార్థినులు

పుల్లూరు గేట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

సరిహద్దులో వాహనాల తనిఖీ

- 200 మంది పోలీసులతో చెకింగ్
- నిబంధనలు పాటించని 223 వెహికిల్స్ సీజ్

ఉండవెల్లి, సెప్టెంబర్ 21 : ఏపీ, తెలంగాణ సరిహద్దు ప్రాంత మైన ఉండవెల్లి మండలం పుల్లూరు టోల్‌గేట్ వద్ద డీఎస్పీ సత్యనారాయణ పర్యవేక్షణలో శనివారం డీఎస్పీతోపాటు సీఐలు, ఎస్సైలు, ఆర్టీవో అధికారులు, 200మంది పోలీసు సిబ్బందితో వాహనాల తనిఖీ చేప ట్టారు. ఏపీ నుంచి వచ్చే లారీలు, ఆర్టీసీ బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనలు, గూడ్స్ వాహనలు ఆర్సీ, లైసెన్స్, ఇన్సూరెన్స్ పేపర్లను తనిఖీ చేసి సరైన ధ్రువపత్రాలు లేని వాహనలను అదుపులోకి తీసుకున్నారు. ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బంది కల గకుండా ప్రత్యేక క్యూ లైన్‌ను ఏర్పాటు చేశారు. సాయంత్రం గద్వాల ఎస్పీ శ్రీనివాసరావు వాహనాల తనిఖీని పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆగస్టు 15న పరిమితికి మించి ఏపీ నుంచి కూలీలను ఆటోలో ప్రయా ణిం చి తరలిస్తూ రోడ్డు ప్రమా దానికి గురై నలు గురు అక్కడిక్కడే మృతిచెం దాల్సారు. ప్రమాదాలను నివారించేందుకు తని ఖీలు చేప ట్టినట్లు తెలిపారు. తని ఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని 101 బైక్‌లు, 122ఆటోలు, గూడ్స్ వాహనాలను అదు పులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. అలాగే 35 స్పీడ్ గన్, 16 డ్రంకెన్ డ్రైవ్, 12స్పాట్ చలాన్లు విధించినట్లు తెలిపారు. రోడ్డు నియమ, నిబం ధనలు పాటిం చాలని సూచిం చారు. కార్యక్రమంలో అలం పూర్, శాంతిన గర్ సీలు రవిబాబు, టాటా బాబు, ఆర్టీవో అసిస్టెంట్ మోటార్ వైహికిల్ ఇన్‌స్పెక్టర్ రాజు, సిబ్బంది కృష్ణకుమార్ డ్డి, 14మంది ఎస్సైలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.